


# నవభూమి

## పాలమూరు

అనుబంధం

30 మార్చి ,2025 ఆదివారం పేజీలు:2

www.epaper.navabhoomi.in


### దారి దోపిడీ దొంగల

# అరెస్టు

- 80 వేలు విలువగల మొబైల్ ఫోన్,15 వేల రూపాయలు నగదు స్వాధీనం
- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి మార్చి29(నవభూమి ప్రతినిధి):** దారి దోపిడీ దొంగతనాలకు పాల్పడిన దొంగలను గుర్తించి అరెస్టు చేసి నగదు, వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు వనపర్తి జిల్లా ఎస్పీ రావులగిరిధర్ తెలిపారు. క్రైమ్ నెం.49/2025 యు/ఎస్ 309 (4) పిఎస్ గోపాల్‌పేట బిఎన్ ఎస్ నేరం ఈ నెల 27 వ తేదీన 6 గంటలకు ఫిర్యదుదారుడి వివరాలు 27 న తెల్లవారుజామున 3 గంటల 30 నిమిషాలకు షేక్ హైమద్ బంలేట్ అల్లాబకాష్ (20) కులం: ముస్లిం, వృత్తి కార్ డ్రైవర్, 2వ రైల్వే గేట్, గద్వాల్ పట్టణం జిల్లా. గద్వాల్ పట్టణ నివాసి షేక్ అహ్మద్ తండ్రి లేట్ అల్లాబకాష్ (20) సంవత్సరాలు, కులం: ముస్లిం, వృత్తి కార్ డ్రైవర్ తన మా తమ్ముడు ఇర్ఫాన్ వారి ఇంట్లో నుంచి 80 వేల రూపాయలు తీసుకుని విజయవాడ వెళ్లి, ఆ డబ్బుతో ఐఫోన్ కొన్నాడు. ఈ నెల 26 న విజయవాడ రైల్వే స్టేషన్ పోలీసులు అతని అన్న అబ్దుల్ కి ఫోన్ చేసి ఇర్ఫాన్ గురించి సమాచారం ఇచ్చారు. అది తెలిసిన అతని అమ్మ మిర్యాలగూడలో ఉంటున్న అతని మామతో ఫోన్ లో మాట్లాడి ఇర్ఫాన్ ని తీసుకరమ్మని చెప్పగా, అతని మామ నవాజ్ విజయవాడకు వెళ్లి ఇర్ఫాన్ ను తీసుకొని వస్తానని చెప్పగా పిర్యాదిదారుడు షేక్ అహ్మద్ తన స్నేహితుడైన రామాంజనేయులు రామాంజి ని తనకు తోడుగా తీసుకొని ఒక కారు (టిఎస్ 3312395) అద్దెకు తీసుకుని, ఈ నెల 26న మిర్యాలగూడకు వెళ్లి ఇర్ఫాన్ ని తన మామ దగ్గర ఉంచి, తిరిగి వస్తూ తన తమ్ముడు కొన్న ఐఫోన్ ను తీసుకొని తిరిగి గద్వాలకు వస్తుండగా, ఈ నేల 27వ తేదీ తెల్లవారుజామున అందాజా 3 గంటల 30 నిమిషాలకు గోపాలపేట మండలంలోని బుద్దారం గ్రామం దాటినా తరువాత ఎర్ర చందనం తోట దగ్గర దారిలో ముగ్గురు వ్యక్తులు కారు ఆపి కొట్టి ఫిర్యాది వద్ద ఉన్న నగదు 15 వందల రూపాయలు, టెక్నో స్పార్క్ ఫోన్ తో పాటు, అతని తమ్ముడి దగ్గర నుండి తీసుకొచ్చిన ఐఫోన్ ను దోచుకున్నారు. మొత్తం వాటి విలువ సుమారు 7 లక్షల 81 వేయి 500 ల రూపాయలు గోపాల్ పేట్ పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేయగా, నిందితులు నేరానికి పాల్పడిన తీరు: నిందితుడు బోయ రామాంజనేయులు, రామంజి, ఫిర్యాది వెంట మిర్యాలగూడ కు వెళ్లి ఫిర్యాదిదారుడు తన తమ్ముడి దగ్గర నుంచి తీసుకొని వచ్చిన 50 వేల రూపాయల విలువైన ఐఫోన్ ను దొంగాలించాలనే ఉద్దేశంతో తనకు వరసకు మామ అగు బుద్దారం గ్రామానికి చెందిన పొడుగు రాజేష్ కు ఫోన్ చేసి తన పథకం గురించి చెప్పగా అందుకు అతను ఒప్పుకొని, అతని గ్రామానికి చెందిన తన స్నేహితులైన విజయ్ కుమార్ మహమ్మద్ సల్మాన్, అశోక్, లకు చెప్పగా వారు కూడా అందుకు ఒప్పుకొని వారి పథకం ప్రకారం రామాంజి ఎప్పటికప్పుడు ఎక్కడ వస్తున్నది. రాజేష్ కు ఫోన్ లో చెప్పిగా, రాజేష్ తన స్నేహితులకు చెప్పి రాజేష్ చెప్పిన ప్రకారం ఒక స్కూటి పై ముగ్గురు కలిసి బుద్దారం దాటిన తరువాత రోడ్ పై బిజినేపల్లి వైపు నుంచి రామాంజి బాధితుడు వస్తున్న కారును అడ్డగించి ఫిర్యాదిని కొట్టి అతని వద్ద ఉన్న ఐఫోన్, సీల్డ్ బాక్స్ అతని టెక్నో స్పార్క్ ఫోన్లను, అతని వద్ద ఉన్న నగదు 1500 వందల రూపాయలను దొంగలించి ఫిర్యాదికి అనుమానం రాకుండా ఉండేందుకు రామాంజి యొక్క మొబైల్ ఫోన్ ను కూడా తీసుకొని దొంగలించి వెళ్ళారు.నిందితుల వివరాల ప్రకారం ఎ1 బోయ రామాంజనేయులు తండ్రి కూచినె ర్ల విగ్, కెటి దొడ్డి మండలం, జోగులాంబ గద్వాల్ జిల్లా,ఎ2 పొడుగు రాజేష్ వయస్సు 22 సంవత్సరాలు, ఎ3 యేషమోని విజయ్ కుమార్, వయస్సు 27 సంవత్సరాలు, ఎ4 మహమ్మద్ సల్మాన్, ఎ5 చెన్నూరు అశోక్, అందరి గ్రామం బుద్దారం, గోపాల్ పేట మండలం, వనపర్తి జిల్లా.నిందితుల నుండి స్వాధీన పరచుకున్నవి. మూడు మొబైల్ ఫోన్ లు ఐఫోన్, సీల్డ్ బాక్స్, టెక్నో స్పార్క్ ఫోన్,సమ్ సాంగ్ ఎ14. 15వేల రూపాయలు.నేరము చేయడానికి వినియోగించిన నాలుగు (04) మొబైల్ ఫోన్లు, హీరో కంపెనీ స్కూటీ నెం. టిజి 7జె4924 లను స్వాధీన పర్చుకోవడం జరిగింది.ఈ కేసు చేదించిన వనపర్తి సీఐ యం.కృష్ణ, గోపాల్ పేట్ ఎస్సై నరేష్ కుమార్, సీసీఎస్ ఎస్సై రామరాజు, హెడ్ కానిస్టేబుళ్లు శ్రీనివాస్ రెడ్డి, నగేష్, కానిస్టేబుళ్లు శ్రీనివాస్, ఆంజనేయులు, అభిషేక్, రాజారామ్, మౌలన, మురళి లు కలసి ఇట్టి కేసును ఛేదించి, అరెస్టు చేసిన అధికారులందరిని వనపర్తి జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్ రావు, వనపర్తి సిఐ కృష్ణ, గోపాల్పేట్ ఎస్సై నరేష్, సీసీఎస్ ఎస్సై రామరాజు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### రుణమాఫీ కోసం గ్రామీణ బ్యాంకు ఎదుట

# రైతుల నిరసన



**అయిజ నవభూమి:-** ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని వరంగల్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీ ఏమైందని రైతులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అలివిగాని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కారు రైతులను నిండా ముంచిందని మండిపడ్డారు. శనివారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలంలోని సింధనూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు ముందు రూ.2 లక్షల రుణమాఫీ తక్షణమే చేయాలని రైతులు నిరసన తెలిపారు. రైతుల నిరసనకు బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురవ పల్లయ్య మద్దతు తెలిపారు.పల్లయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. రైతులకు కన్నీళ్లు తెప్పిస్తున్న దుర్మార్గమైన సర్కారు ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ సర్కారేనని దుయ్యబట్టారు. ఇది కాలం తెచ్చిన కరువు కాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కరువని అన్నారు. కాంగ్రెస్ అంటేనే కరువు, కుట్ర, నయవంచన, మోసం, దగా అని మండిపడ్డారు. రైతు భరోసా ఎకరాకు రూ.15, 000 ఇస్తామని చెప్పి, సిగ్గు లేకుండా రూ.12,000 లకు తగ్గించారని, ఆ రూ.12,000 కూడా వేయకుండా రూ.6 వేలు వేస్తున్నారని విమర్శించారు.ఐదెకరాల రైతులకు రైతు భరోసా వేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. భూమిలేని నిరుపేద కూలీలకు ఉపాధి హామీ పథకం కింద రూ.12 వేలు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. కౌలు రైతులకు రూ.15 వేలు ఇస్తామని ప్రభుత్వం దగా చేసిందని ఎద్దేవా చేశారు. ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో అర గ్యారెంటీ కూడా అమలు చేయలేని చేతగాని దద్దమ్మ రేవంత్ రెడ్డి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. 420 హామీలు ఇచ్చి పక్కా 420గా రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోతాడని విమర్శించారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, పించన్ల పెంపు ఏవీ లేవన్నారు.నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులను మోసం చేసిన ఘనుడు రేవంత్ రెడ్డి అని పల్లయ్య మండిపడ్డారు. తెలంగాణ ప్రజలకు పంగనామాలు పెట్టి పదవి కాపాడుకునేందుకు ఢిల్లీకి మూటలు మోస్తున్నాడు తప్ప.. రాష్ట్రానికి ఒరుగపెట్టింది ఏమీ లేదన్నారు. ప్రజాపాలన కాదు ఇది రాబందుల పాలన, నిర్బంధాల పాలన అని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను మెడలు వంచైనా బీఆర్ఎస్ అమలు చేయిస్తుందని రైతులకు చెప్పారు. కార్యక్రమంలో రైతులు దేవేంద్ర రెడ్డి, కుర్వ తిమ్మప్ప, ఉప్పరి దేవేంద్ర, తులసి గౌడ్, కుమ్మరి జమ్మన్న, నడిపి రామన్న, చాకలి రంగన్న, మెడికల్ రాజు, నడిపెన్న, ఉరుకుందమ్మ, పార్వతమ్మ, కోటి, బోయ వీరేష్, నరసింహులు, మాధవ్ తదితరులు



## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ఆనందంగా గడపాలి

### కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం

### శాలువా, పూలమాలతో సత్కరించిన ఎస్పీ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్





**వనపర్తి మార్చి29(నవభూమి ప్రతినిధి):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరి అని వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఏ ఎసై చంద్రశేఖర్ గౌడ్ ను కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయం సమావేశ భవనంలో పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన్నారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో చంద్రశేఖర్ గౌడ్ దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబానికి దూరంగా ఉంటూ ఎన్నో రకాల త్యాగాలతో పాటు ప్రజలకు సేవలు అందించడం ఎంతో గర్వకారణం అన్నారు. పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, వనపర్తి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడాని తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. మీ అనుభవం సేవలు భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 1990వ సంవత్సరంలో చంద్రశేఖర్ గౌడ్ పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 35 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి శనివారం పదవి విరమణ పొందారు. శాంతి భద్రతల పరిరక్షణలో తనవంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఏఎస్సై, చంద్రశేఖర్ గౌడ్ ను చివరగా జిల్లా ఎస్పీ, సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అదనపు ఎస్పీ ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, కార్యాలయం ఏ ఓ సునందన, వనపర్తి సీఐ కృష్ణ, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు అప్పలనాయుడు, శ్రీనివాస్, వనపర్తి రూరల్ ఎస్సై జలంధర్ రెడ్డి, కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడల వల్ల స్నేహభావం, ఐక్యత పెరుగుతాయి

**పెద్ద మందడి నవభూమి:–** క్రీడల వల్ల స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని, అలాగే క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం వనపర్తి జిల్లా పెద్ద మందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా పామిరెడ్డి పల్లి ప్రీమియం లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడాల వల్ల యువత మధ్య ఐక్యత పెరుగుతుందని, మానసిక ఉల్లాసంతోపాటు శారీరక దృఢత్వం పెరుగుతుందన్నారు. మొదటి బహుమతి 20 వేలు రూపాయల నగదును మాజీ మంత్రి ప్రకటించారు. అలాగే ద్వితీయ బహుమతి 10 వేలు, తృతీయ బహుమతి 5 వేలు నగదును మాజీ ఎంపీపీ ఎమ్ మన్నెపురెడ్డి ప్రకటించారు.

# వాటర్ పేరుతో అక్రమ దందాలు

- ప్రజల ప్రాణాలకు రక్షణేది ◆ మినరల్ వాటర్ పేరిట అక్రమ దందా ◆ అధికారుల తనిఖీలు శూన్యం
- ఎండలు మండుతున్నవేళ పుట్టగొడుగుల పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్లు
- ప్రజల ప్రాణాలతో చెలగాటం కనిపించని బిఐఎస్ ప్రమాణాలు





**కల్వకుర్తి,నవభూమి:–** మండుచున్న ఎండలతో పట్టణాల నుండి పల్లెల వరకు మినరల్ వాటర్ వినియోగం పెరిగిపోయింది. ప్రజలు తాగే నీరు ఎంతవరకు సురక్షితమనే పరిస్థితి నెలకొంది దీనిని ఆసరాగా చేసుకుని మార్కెట్ లో మినరల్ వాటర్ పేరిట అక్రమార్కులు అక్రమ దందాలకు తెరలేపారు. ప్రతి వీధిలో ఐదు నుంచి పది వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతూ ప్రమాణాలను పరీక్షించాల్సిన అధికారులు నిద్రవస్తాలో జోకుతున్నారని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. అపరిశుభ్రంగా ఉన్న ప్లాస్టిక్ ట్యాంకుల్లో నీటిని నిలిపి సరఫరా చేస్తున్న వాటర్ ప్లాంట్ నిర్వాహకులు ఎండలు మండుతున్న వేళ పట్టణాలు,పల్లెల్లో నీటి శుద్ధి పేరిట విచ్చలవిడిగా పుట్టుకొస్తున్న వాటర్ ప్లాంట్ల దందాలు మొదలయ్యాయి. ప్రజలు త్రాగేనీటి నాణ్యతను పరిశీలించాల్సిన అధికారుల నిఘా లేకపోవడంతో వాటర్ ప్లాంట్ నిర్వాహకుల అక్రమాలు అధికమైన్నాయి. ప్లాంట్ యజమాన్యులు బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బిఐఎస్) నిబంధనలు పాటించకుంనే మినరల్ వాటర్ పేరుతో మాయాజాలం చేస్తూ అపరిశుభ్రమైన నీటిని విక్రయిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రజారోగ్యాన్ని దెబ్బతీసే నీటి వ్యాపారానికి కళ్ళెం వేయాల్సిన స్థానిక సంస్థలు, ఫుడ్ సేఫ్టీ తనిఖీ అధికారుల జాడేలేదు. పట్టణాలు, గ్రామాలలో మినరల్ వాటర్ ప్లాంట్స్ పుట్టగొడుగుల పిలుస్తున్నా అధికారుల కంటికి కనబడడం లేదంటే వారి పనితీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఏప్రిల్ మే మాసాలలో త్రాగునీటి వినియోగం అధికంగా ఉండనుండగా ఇప్పటి నుంచే అధికారుల తనిఖీలు మినరల్ వాటర్ పేరిట సాగుతున్న అక్రమ దందాలకు కళ్ళెం వేసి ప్రజా ఆరోగ్యానికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. పాటించని నిబంధన నిబంధనల ప్రకారం వాటర్ ప్లాంట్ లలో ఎయిర్ కండిషనర్ తో పాటు కెమికల్ ల్యాబ్, మైక్రో బయాలజీ ల్యాబ్, ఫిల్లింగ్ గది, డి ఐ ఎస్ నిబంధనలకు అనుగుణంగా ప్లాంట్ అంతా స్టెయిన్ లెస స్టీల్ తో ఉండాలి. ఇవే కాకుండా అధికారులు ప్రతి మూడు నెలలకు ఒకసారి ఆయా ప్లాంట్లలో నీటి నమూనాలను సేకరించి పలు రకాల పరీక్షలు నిర్వహించాలి. సంతృప్తికరంగా ఉంటేనే లైసెన్స్ ఇవ్వాల్సి ఉంటుంది. ప్లాంట్ నిర్వహణతో పాటు ప్యాకెట్లు, బాటిళ్లకు ప్రత్యేక అనుమతులు తీసుకోవాల్సి ఉంటుంది. కానీ అధికారులు ఇవేమీ పట్టించుకోకపోవడం గమనార్ధం వాటర్ ప్లాంట్ల తనిఖీ లేవి బోరు నీటిని ట్యాంకుల్లోకి పంపి క్లోరినేషన్ చేయాలి. కొంత సమయం తర్వాత సాండ్ ఫిల్టర్ లో శుభ్రం చేయాలి. మినరల్స్ ను జత చేసి ఓజోనైజేన్ జలపాలి. ఆల్ట్రా వయోలేట్ రేడియేషన్ ద్వారా శుద్ధి చేసిన నమూనాలు తీయాలి. వాటిని మైక్రోబయాలజీ కెమిస్ట్రీ ప్రయోగశాలలో పరీక్షించాలి ఆ తర్వాత క్యాన్ లోకి, బాటిల్ లోకి తీసుకోవాలి. ప్రమాణాలను పాటించని ప్లాంట్ల పై 1954 చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలి. మూడు నెలలకు ఒకసారి ప్లాంట్లను తనిఖీ చేసి గుర్తింపు లేని వాటిని రద్దు చేయాల్సి ఉంది కానీ ఫుడ్ ఇన్స్పెక్టర్ మున్సిపల్,గ్రామ పంచాయతీ అధికారులు ఎక్కడ కూడా ఈ ప్రమాణాలను పరిశీలించిన దాఖలాలు లేవు. త్రాగేనీరు తియ్యగా రుచిగా ఉంటే చాలా...రంగులేని నీరు కాస్త తీయగా ఉంటే చాలనే ఉద్దేశంతో మినరల్ వాటర్ ప్లాంట్లను నడిపిస్తున్నారు నిబంధనల మేరకు నీటిని శుద్ధి చేయకుండానే అమ్మకాలు చేస్తున్నారు. బాటిల్ నీటిని కొన్న రెండు రోజుల్లోనే అందులో చిన్న చిన్న క్రీములు తయారవుతున్నాయి. ఈ నీటిని త్రాగడం ద్వారా అనేక వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నాయని వైద్య నిపుణులు చెప్తున్నారు కలరా, టైఫాయిడ్, చర్మవ్యాధులతో పాటు అనేక వ్యాధులు వచ్చే అవకాశాలు ఉందంటున్నారు. నిర్వహణ లోపంతో మిషన్ భగీరథ మీరు కూడా కలుషితమే ప్రజల దాహాన్ని తీర్చే ప్రధాన లక్ష్యంతో అన్ని రకాల పరీక్షల తరవాత పంపిణీ చేస్తున్న మిషన్ భగీరథ నీరు కూడా నిర్వహణ లోపంతో కలుషితమవుతుందనే వార్తలు గుప్పుమంటున్నాయి. మిషన్ భగీరథ నీరు పైపులు పగలడంతో నీరు కలుషితం అవుతున్న సంఘటనలు నిత్య కృత్యమైనాయి. అలాగే నీటి రంగు మారడం, వాసన రావడం వంటి సమస్యలతో ప్రజలు మినరల్ వాటర్ ప్లాంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఇంక స్థానికంగా వెలసిన మినరల్ వాటర్ ప్లాంట్లలో శుద్ధి చేస్తున్న నీటిని అధికారులు పరీక్షించారా లేదో తెలుసుకోండి. అధికారులు సర్టిఫైడ్ చేసిన మినరల్ వాటర్ ప్లాంట్స్ లో నీరు తాగడం అనుకూలమైనది. అయితే త్రాగునీటి వినియోగంలో జాగ్రత్తలు తీసుకోవాలి లేదంటే అనారోగ్యానికి గురికావలసి ఉంటుంది. వాటర్ ప్లాంట్ల పై పర్యవేక్షణ పెంచాలి నీటి సిద్ది పేరుతో వ్యాపారం సాగిస్తున్న వాటర్ ప్లాంట్లను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాల్సి ఉండగా ఇప్పటివరకు ఒక్కసారైనా తనిఖీలు చేసిన పాపాన పోలేదు. మినరల్ వాటర్ బాటిల్స్ నీటితో రెండు మూడు రోజులు ఉంచితే నాచు పురుగులు ఏర్పడుతున్నాయి. గ్రామాలలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వాటర్ ప్లాంట్ లపై చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చే అందుకు సురక్షితమైన నీటిని అందించేలా అధికారులు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయం పై నవభూమిన్యూస్ ప్రతినిధి ఫుడ్ కమిషన్ చైర్మన్ కి చరవాణి ద్వారా వివరణ అడగగా స్పందిస్తూ ఎలాంటి పర్మిషన్ లేని, నాణ్యత ప్రామాణాలు పాటించని అలాంటి ప్లాంట్ల పై చర్యలు తీసుకుంటామని గుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు.

### నాగర్ కర్నూల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం..

# ఐపీఎస్ అధికారి సహా ఇద్దరు మృతి

**అమ్రాబాద్ నవభూమి:–** నాగర్ కర్నూల్ జిల్లా అమ్రబాద్ మండలంలోని పగవరపల్లి–దోమలపెంట మధ్య రోడ్డు ప్రమాదం జరిగింది. ఇన్నోవా కారు, బస్సు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో మహారాష్ట్రకు చెందిన ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. వారిలో ఒకరు మహారాష్ట్రకు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారిగా గుర్తించారు. సీనియర్ ఐపీఎస్ అధికారి, డీసీపీ సుధాకర్ పాతరే మరో వ్యక్తితో కలిసి శ్రీశైలం వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. మరో వ్యక్తి సుధాకర్ పాతరే తోడల్లుడు భగవత్ ఖొడాకేగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. డీసీపీ సుధాకర్ పాతరే మహారాష్ట్ర పోలీసు శాఖలో వివిధ హొదాల్లో పనిచేశారు. ఈయన 2011 బ్యాచ్‌కు చెందిన మహారాష్ట్ర క్యాడర్ ఐపీఎస్ అధికారి.

